క్లుప్తంగా

దివ్యాంగ విద్యార్థికి ఆర్థిక సాయం



కవిటి: మహేష్‌కు సాయమందిస్తున్న సంఘ సభ్యులు

కవిటి: కుసుంపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు యలమట్టి మహేష్ ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. పేదరికంతో చదువుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని స్థానిక మాతృమూర్తి యూత్‌సభ్యులు తమవంతుగా రూ. ఐదు వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని విద్యార్థి మహేష్‌కు ఆదివారం అందజేశారు.

నేత్రపర్వంగా చింతామణి సంబరం



అమ్మవారి తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం.. కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి సంబరం ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మొక్కుబడులు తీర్చుకునే క్రమంలో ఈ సంబరాలు నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపంగా భావించే గజ ముద్దను మేళతాళాలు.. బాజాభజంత్రీలతో తిరువీధి జరిగింది. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేశారు.

బ్రహ్మాస్త్రం తయారీపై అవగాహన



బ్రహ్మాస్త్రం తయారీని వివరిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంలో బ్రహ్మాస్త్రం తయారు చేయడంపై స్థానిక రైతులకు సబ్ డివిజన్ యాంకర్ యశోద జాడుపూడి పంచాయతీ పరిధి బసవపుట్టుగ గ్రామంలో ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కూరగాయల పంటలకు సామూహికంగా వంద లీటర్ల బ్రహ్మాస్త్రం తయారు చేసే విధానాన్ని వివరించారు. ఒక ఎకరానికి వంద లీటర్ల నీటికి 2–3 లీటర్ల బ్రహ్మాస్త్రం కలిపి పిచికారీ చేయాలని, దీన్ని ఆరు నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చని మండల యాంకర్ లోహిదాస్ సూచించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ జానకీరావు, జగ్గారావు, మాస్టర్ ట్రైనర్ సత్యనారాయణ, మండల యాంకర్ శివానందం, ఐసీఆర్పీ శ్రీదేవి, స్వాతి, సుహాసిని, లీడ్ ఫార్మర్స్ కవిత పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ఎమ్మెల్సీ దువ్వాడ పూజలు



ఆంజనేయస్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ దువ్వాడ తదితరులు

కోటబొమ్మాళి: జాతీయ రహదారి నిమ్మాడ జంక్షన్‌లో ఉన్న అంభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సం ఆదివారం జరిగింది. స్థానిక నాయకులు శిమ్మ పాపారావు, గూట్ల లక్ష్మణరావు, కింజరాపు అప్పన్న, ఎంపీటీసీ సభ్యుడు నేతింటి అప్పారావు, వాన జనార్దన, ఆదినారాయణ ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాగా దువ్వాడకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, సర్పంచ్‌లు నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు తదితరులున్నారు.

ఎన్నికలకు పక్కా ఏర్పాట్లు



మాట్లాడుతున్న రాహుల్ కుమార్ రెడ్డి

టెక్కలి: స్థానిక సంస్థలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను టెక్కలి డివిజన్‌లో ప్రశాంతంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేసినట్లు సబ్ కలెక్టర్, ఎన్నికల నోడల్ అధికారి టి.రాహుల్‌కుమార్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన 'సాక్షి' తో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అలాగే డివిజన్ పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 12 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 330 మంది పోలీస్ సిబ్బందితో పాటు అదనంగా కొన్ని చెక్‌పోస్టుల వద్ద 15 మంది చొప్పున పోలీస్ సిబ్బందిని విధులకు కేటాయించామన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కెమెరాలతో పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. ప్రశాంత పోలింగ్‌కు అందరూ సహకరించాలన్నారు

చరిత్రాత్మక ఘట్టం

- వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

టెక్కలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం చరిత్రాత్మక ఘట్టమని నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భవించి 12 ఏళ్లు పూర్తయి.. 13వ ఏటలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆదివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. టెక్కలిలో జరిగిన ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం రాష్ట్రంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు స్తంభించిపోయావన్నారు. అటువంటి సమయంలో రాజన్న ఆశయానికి ఊపిరిగా తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రాత్మక ఆలోచనలకు అనుగుణంగా ప్రజా సంక్షేమం కోసం ఆవిర్భవించిన పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేశారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, టెక్కలి, సంతబొమ్మాళి జెడ్పీటీసీ సభ్యులు దువ్వాడ వాణి, పాల వసంత్‌రెడ్డి, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు పి.జనకమోహన్‌రావు, బి.మురళీ, కె.జగన్నాయకులు, నాయకులు టి.జానకీరామయ్య, చింతాడ గణపతి, కె.సతీష్, బి.నాగేశ్వరరావు, జె.జయరాం పాల్గొన్నారు.

సామాన్యుడి సాధికారతే లక్ష్యం

ఇచ్ఛాపురం రూరల్: సామాన్యుడి సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లొద్దపుట్టిలోని విజయ సంకల్పయాత్ర విజయ స్థూపం వద్ద కేక్ కట్‌చేశారు. వైఎస్సార్ చిత్రపటానికి పాలభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. 12 ఏళ్లలో పార్టీ ఎంతో ఉన్నతంగా ఎదిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతిగా సీఎం జగనన్న అందిస్తున్న పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాబాల స్వర్ణమణి, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి, ఏఎంసీ చైర్మన్ ఎన్.బాబూరావు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టి విజయ స్థూపం వద్ద కేక్ కట్ చేస్తున్న సాయిరాజ్

కవిటి: పార్టీ ఆవిర్భావదినోత్సవాన్ని కవిటిలో నాయకులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకంచేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం కావటానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. నాయకులు జల్లు యుగంధర్, పి.లక్ష్మణరావు, బి.జయప్రకాష్, పి.నేతాజీ, పీఎం తిలక్, పి.శ్రీరాములు, వై.సీలయ్య, డి.కృష్ణారెడ్డి, బర్ల నాగభూషణం, పి.సీలాచలం.పి.శేఖర్, వై.అశోక్, బద్రి ప్రకాష్, నారాయణస్వామి, భద్రాచలం, ఎం.లచ్చయ్య, మానేక శంకర్ పాల్గొన్నారు.



కవిటి: పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు

కోటబొమ్మాళి: పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు అప్పన్న, సర్పంచ్‌లు కాళ్ల సంజీవరావు, బమ్మిడి గణపతి, ఎస్‌వీ రమణ, బొడ్డు వెంకటరమణ, రాంపాత్ని శివారెడ్డి పాల్గొన్నారు.

కంచిలి: పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు నివాళులర్పించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లద్దుకేశవపాత్రో, సచివాలయ మండల కన్వీనర్ కొణవల సురేష్ పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధర్యంలో రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హెచ్‌హెన్‌పేటలోని కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. నక్క భీమారావు, పి.మేనకేతన రెడ్డి, పాల మహేష్ రెడ్డి, బి.సుధాకర్, పి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నందిగాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోనే రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద తిలక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కురమాన బాలక్రిష్ణారావు, సర్లాన బైరాగి, రేగల కూర్మారావు, వైస్ ఎంపీపీ వసంతకుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితుడు చిన్ని జోగారావు పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోదమ్మ, సోంపేట సర్పంచ్ నగిరి ప్రభావతి, మండలపార్టీ అధ్యక్షుడు తడక జోగారావు, రేగు బాలయ్య, టి.ఢిల్లీ, కె.తిరుపతి పాల్గొన్నారు.



టెక్కలి వైఎస్సార్ విగ్రహం వద్ద కేకు కట్ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

లక్ష్యం, ఆశయం కోసం పుట్టిన పార్టీ

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: లక్ష్యం, ఆశయం కోసం వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాసలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకుడు కేవీ సూర్యనారాయణ రాజుతో కలిసి పార్టీ జెండాను ఎగురవేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మరణాంతరం రాష్ట్రంలో నెలకున్న పరిస్థితులు, చంద్రబాబు, ఆయన మీడియా ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నటువంటి నేపథ్యంలో వెలసినదే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పార్టీ పరిశీలకుడు సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ.. పేదలకోసం పుట్టినటువంటి మనిషి వైఎస్సార్ అన్నారు. ఆయన మరణాంతరం ఆవిర్భవించిన పార్టీ తక్కువ సమయంలో అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ, మూడు మండలాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు



కోటబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సంతబొమ్మాళి: పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వసంతరెడ్డి



కంచిలి: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దేవదాస్‌రెడ్డి తదితరులు



నందిగాం: పార్టీ జెండా ఎగురవేస్తున్న పేరాడ తిలక్ తదితరులు



సోంపేట: వేడుకలు నిర్వహిస్తున్న ఎంపీపీ ఎన్.దాస్ తదితరులు

'స్థానిక' పోరుకు సర్వం సిద్ధం

- టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 162 మంది ప్రజాప్రతినిధులు

టెక్కలి: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సోమవారం జరగనున్న పోలింగ్ కోసం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. టెక్కలి డివిజన్ పరిధిలో గల 162 మంది ప్రజాప్రతినిధులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కుమార్‌తో పాటు టెక్కలి డివిజన్ నోడల్ అధికారి, టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం పరిశీలించారు. టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్.ఎన్.పేట, కొత్తూరు, సారవకోట మండలాలకు చెందిన తొమ్మిది మంది జెడ్పీటీసీలు, 151 మంది ఎంపీటీసీ సభ్యులు, ఇద్దరు ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 107 మంది మహిళలు, 55 మంది పురుషులు ఉన్నారు. ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల పరిధిలో కఠినతరమైన నిబంధనలు అమల్లో ఉంటాయి.



పలాస తహసీల్దార్ కార్యాలయానికి ఎన్నికల సామగ్రితో చేరుకున్న సిబ్బంది

పలాస డివిజన్‌లో 219 మంది ఓటర్లు

పలాస: పలాస రెవెన్యూ డివిజన్‌లోని ఎనిమిది మండలాలకు చెందిన స్థానిక సంస్థల ఓటర్లు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కేంద్రంలో మొత్తం 219 మంది ప్రజాప్రతినిధులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. కాగా ఎన్నికల సిబ్బంది తహసీల్దార్ కార్యాలయానికి ఆదివారం సాయంత్రానికి సామగ్రితో చేరుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మధుసూదనరావు మాట్లాడుతూ.. పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం, తహసీల్దార్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద అభ్యర్థుల తరఫున పోలింగు ఏజెంట్లతో పాటు ఒక పీవో, ఏపీవో, ఇద్దరు వోపీవోలు ఉంటారని చెప్పారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.



టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ నవీన్‌కుమార్, టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

పక్కా ఏర్పాట్లు

- టెక్కలి నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకోనున్న 6,334 మంది పట్టభద్రులు
- 6 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

టెక్కలి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం ఎనిమిది నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ మేరకు ఆదివారం టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని పంపిణీ చేయగా.. జేసీ ఎం.నవీన్‌కుమార్ ఈ ప్రక్రియను పరిశీలించారు. టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం మండలాల్లో 6,334 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 4603 పురుషులు, 1730 మంది మహిళలు ఉన్నారు. టెక్కలి మండలంలోనే 2,258 మంది ఓటర్లు ఉండగా వారిలో 1600 మంది పురుషులు, 658 మంది మహిళలు ఉన్నారు. వీరికి ఆదర్శ పాఠశాల (మెయిన్‌స్కూల్)లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కోటబొమ్మాళి మండలంలో 1643 మంది ఓటర్లు ఉండగా..వీరిలో 1205 మంది పురుషులు, 438 మంది మహిళలు ఉన్నారు. వీరికి కోటబొమ్మాళి జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సంతబొమ్మాళి మండలంలో 1067 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 780 మంది పురుషులు, 287 మహిళలు. వీరికి సంతబొమ్మాళి జెడ్పీ ప్రాథమికోన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నందిగాం మండలంలో 1366 మంది ఓటర్లు ఉండగా.. వారిలో 1018 పురుషులు, 347 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. వీరికి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి పీవో, ఏపీఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్, వెబ్ కాస్టింగ్ సిబ్బంది పోలింగ్ విధులు చేపట్టనున్నారు. శ్రీకాకుళం ట్రాఫిక్ డీఎస్పీ జి.వి.ప్రసాద్ నేతృత్వంలో డివిజన్ పరిధిలో 330 మంది పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు.



టెక్కలి: టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ జి.వి.ప్రసాద్



పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న జేసీ నవీన్‌కుమార్, ఎన్నికల నోడల్ అధికారి టి.రాహుల్‌కుమార్ రెడ్డి

మందస: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి మందస పట్టణంలో ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. శ్రీరాజా శ్రీనివాస స్మారక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 11, 12 కేంద్రాలను ఏర్పాటు చేశారు. 11వ కేంద్రంలో 710, 12వ కేంద్రంలో 713 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తహసీల్దార్ బడే పాపారావు చెప్పారు. రెండు పోలింగ్ కేంద్రాలలో 16 మంది ఎన్నికల అధికారులు, 18 మంది ఎస్కార్ట్‌లు విధులు నిర్వహించనున్నారన్నారు. ఏర్పాట్లను తహసీల్దార్ పాపారావు ఆదివారం పర్యవేక్షించారు.

వజ్రపుకొత్తూరు/వజ్రపుకొత్తూరు రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జోనల్ ఆఫీసర్ మట్ట రవిక్రిష్ణ అన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో 966 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకుంటారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఎంఆర్ఐలు డి.పవిత్ర, ఎస్.కిరణ్‌కుమార్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

కంచిలి: కంచిలిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆదివారం సాయంత్రమే పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు.

హిందీపై భయం విడనాడాలి


కంచిలి: పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు హిందీ సబ్జెక్టుపై భయం విడనాడి పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని హిందీ ప్రచారకుడు నిరంజన్ ఖడంగా పేర్కొన్నారు. మఠం సరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లా అభివృద్ధికి రాజగోపాలరావు కృషి

కాశీబుగ్గ: వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేసిన దార్శనీకుడు మాజీ ఎంపీ, దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు అని రాజగోపాలరావు శతజయంతి ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ మైదానంలోని గాలిమేడ వద్ద బొడ్డేపల్లి శతజయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుసార్లు లోక్‌సభకు శ్రీకాకుళం తరఫున ప్రాతినిథ్యం వహించిన ఘనత రాజగోపాలరావుకే దక్కిందన్నారు. వంశధార ప్రాజెక్టుతో పాటు జిల్లాలో ఉన్నటువంటి అనేక వ్యవసాయాధారిత నిర్మాణాలకు, వ్యవసాయ రంగానికి ఎంతో మేలు చేశారన్నారు. జిల్లాలో నిర్మించిన సుగర్ఫ్యాక్టరీ, శ్రీకాకుళం, ఆమదాలవలస పారిశ్రామికవాడలు, శిక్షణ సంస్థలు ఈయన హయాంలో నిర్మించబడ్డాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, నాయకులు వజ్జ బాబూరావు, దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ హేమబాబుచౌదిరి, బి.డి.రావు, సంపతిరావు జయరాం, పైల సూరిబాబు, యవ్వారి మోహనరావు, బడ్డ నాగరాజు, సంపతిరావు జయరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జీవితేశ్వరరావు

నేడు వాహనాల వేలం

కాశీబుగ్గ: వివిధ సందర్భాల్లో పట్టుబడిన 11 ద్విచక్ర వాహనాలను సోమవారం ఉదయం వేలం వేయనున్నట్టు పలాస ఎస్ఈబీ ఇన్‌చార్జి సీఐ కె.కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్‌కార్డు, వెయ్యి రూపాయల ధరావత్తుతో ఎస్ఈబీ పోలీసు స్టేషన్ వద్దకు హాజరు కావాలన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు శుభరాట

కంచిలి: తలతంపర గ్రామంలో నిర్వహించబోయే శ్రీరామనవమి ఉత్సవాల కోసం శుభరాటను ఆదివారం వేశారు. ఏటా ఈ గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.



శుభరాట వేస్తున్న దృశ్యం

సత్ప్రవర్తనతోనే విజయం

మందస: సత్ప్రవర్తనతోనే విజయం సిద్ధిస్తోందని స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రఘుపాత్రుని సుభాషిణి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జోగి జనార్దన్ అన్నారు. గురుకులంలో ఆదివారం కన్నవారి దీవెనలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులు మంచి ప్రవర్తన, వినయ విధేయత కలిగి ఉండాలన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయని, చక్కగా చదువుకుని ప్రయోజకులుగా మారాలని కోరారు. కృషితో దేనైనా సాధించవచ్చునన్నారు. పరీక్షలంటే భయాన్ని విడనాడాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు తల్లిదండ్రులు, గురువుల దీవెనలు అందుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ కె.నాగమణి, బి.ప్రమీల, ఐ.శశివర్ణ, పి.చిన్నబాబు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆశీస్సులు తీసుకుంటున్న విద్యార్థినులు

పోలింగ్ ఏజెంట్లే కీలకం

కవిటి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి బూత్ ఏజెంట్లపాత్ర కీలకమైనదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. కవిటిలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలకు జనరల్ ఏజెంట్, బూత్ ఏజెంట్లు, రిలీవర్ ఏజెంట్ల ఏర్పాట్లను స్థానిక పార్టీ శ్రేణులతో సాయిరాజ్ ఆదివారం చర్చించారు. వీరి జాబితాను సకాలంలో పోలింగ్ అధికారులకు అందించాలని నాయకులకు సూచించారు. నాయకులు జల్లు యుగంధర్, పూడి లక్ష్మణరావు, పి.సీలాచలం, పి.చంద్రశేఖర్, దుద్ది ధర్మారావు ఉన్నారు.

కేంద్రాల పరిశీలన

ఇచ్ఛాపురం: పట్టణంలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను సాయిరాజ్ పరిశీలించారు. పోలింగ్ ఏజంట్లకు సూచనలు చేశారు.